
డుంబ్రిగుడ బాలికల ఆశ్రమ పాఠశాలలోని జరిగిన వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు


జికె వీధిలో మాట్లాడుతున్న ఎంపీపీ కుమారి, అధికారులు, నేతలు


హుకుంపేటలో జెండా ఆవిష్కరణలో ఎంపీపీ రాజుబాబు, అధికారులు


ముంచంగిపుట్టు మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు, విద్యార్థులు


డుంబ్రిగుడలో జెండా వందనం చేసి మాట్లాడుతున్న ఎంపీపీ బాకా ఈశ్వరి

మువ్వన్నెల జెండా రెపరెపలు

• ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం • వాడవాడలా పతాకావిష్కరణలు • తరలివచ్చిన ప్రజలు


పాడేరులో జెండాను ఆవిష్కరిస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్

సాక్షి,పాడేరు: స్వాతంత్య్ర దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధులను స్మరించారు. స్వాతంత్య్ర సమరయోధుల ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

పాడేరులోని రెడ్‌క్రాస్ సొసైటీలో సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా సర్వజన ఆస్పత్రిలో అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ తమర్బ నరసింగరావు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాడేరు మేజర్ పంచాయతీ కార్యాలయంతో పాటు అన్ని పంచాయతీలు, గ్రామ సచివాలయాల్లోను స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ముంచంగిపుట్టు: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ సీతమ్మ, తహసీల్దార్ శంకరరావు, ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి, ఎంఈవో కృష్ణమూర్తి, ఏపీఎం కళావతి, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, జీసీసీ మేనేజర్ కుమారస్వామి, సూపరింటెండెంట్ గీతాంజలి, నేతలు సన్యాసమ్మ, నీలకంఠం, జయదేవ్ , అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ బాకా ఈశ్వరి , ఎస్ఐ కె.పాపినాయుడు, వైద్యాధికారులు రాంబాబు, నజీబ్, ఎంఈవో-2 బి.బి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ కె.భవాని, సర్పంచ్‌లు వెంకటరావు, గుమ్మ నాగేశ్వరారావు, శారద, రామ్మూర్తి, సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు గీతా, పీఆర్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీపీ కూడా రాజుబాబు, ఎంఈవో చెల్లయ్య, సీఐ సన్యాసినాయుడు, ఏవో సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.


పాడేరులో జెండాను ఆవిష్కరిస్తున్న అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింగరావు


గంగవరంలో జెండాకు వందనం సమర్పిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు

పెదబయలు: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ వరహాలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ త్రినాథరావునాయుడు, వైస్ ఎంపీపీలు సోనే, రాజుబాబు, మాజీ ఎంపీపీలు ఉమామహేశ్వరరావు, సూర్యనారాయణ, నాయకులు కొండబాబు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ గిడ్డి రాజ్‌కుమార్, ఎంపీపీ లొంబోరి అప్పలరాజు, సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ షణ్ముఖరావు, జీసీసీ బీఎం బాబూరావు, సీడీపీవో బాలదేవి, ఎంఈవో చిట్టపులి బాబూరావుపడాల్, ఎంఈవో-2 వెంకటరమణ, హెచ్‌ఎం మత్స్యరాస మత్స్యరాజు, వైద్యాధికారి డాక్టర్ కిశోర్, ప్రిన్సిపాళ్లు పారయ్య, వేణుగోపాల్, ఎస్‌వోలు సువర్ణ, పద్మ, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, ఐసరం హనుమంతరావు, సురభంగి రామకృష్ణ, లసింగి మాలన్న, ఎంపీటీసీ సభ్యురాలు మత్స్యరాస విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య పడాల్, డీఎఫ్ఓ నరసింగరావు, తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంఈఓలు ప్రసాద్, బోడంనాయుడు, సూపరింటెండెంట్ నీలవేణి, సీఐ వినోద్‌బాబు, సీడీపీవో శ్రీదేవి, హెచ్‌ఎంలు రామరాజు, రాజు, శాస్త్రవేత్తలు సందీప్ నాయక్, జోగారావు, ఏపీవో రాజు, ఏఈ రమణబాబు, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.


పెదబయలులో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వరహాలమ్మ


వై.రామవరంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ ఆనందరావు, అధికారులు

కొయ్యూరు: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ బడుగు రమేష్ , ఎంపీడీవో ప్రసాదరావు, ఎంఈవో రాంబాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, ఏపీవో అప్పలరాజు, డీటీ అప్పన్న, ప్రిన్సిపాళ్లు సుధ, లక్ష్మణ్, సీడీపీవో దేవామణి, వైద్యుడు హేమంత్ చౌదరి, హెచ్‌ఎంలు బాలమురళీకృష్ణ రవికుమార్, మృధుబాషిణి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ బోయిన కుమారి, ఏవో ఇమ్మాన్యుయల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

సీలేరు: సీలేరులో జరిగిన వేడుకలో ఎస్ఐ రవీంద్ర, సర్పంచ్ దుర్జో, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్, బుచ్చిబాబు. జెన్ కో అధికారులు చంద్రశేఖర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఎంఈవో సత్యనారాయణదొర, జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి , ఎంపీటీసీ సభ్యులు పెద్దిరాజు, గంగదుర్గ, చంద్రరాణి, సత్యనారాయణ, సీఐ గౌరీ శంకర్, ఎస్ఐలు నరసింహమూర్తి, చినబాబు, ఎంఈవో పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని జరిగిన వేడుకలో సిఐ బి.నరసింహమూర్తి, ఎంపీడీవో కె.ఆర్.విజయ, ఎంఈవో పి.శ్రీనివాసరావు, ఏపీసీసీ కార్యదర్శి బాబు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ కలుముల అక్కమ్మ, లక్ష్మీ, మరిడమ్మ, శివ, కామరాజు, రమణమ్మ , రామలక్ష్మి, లీలావతి, చంద్రకళ, రెడ్డి, తమ్మన్నదొర, వెంకటేశ్వర్లు, పార్వతి, ఎస్ఐ వెంకటేష్, ఎంపీడీవో వై.లక్ష్మణరావు, ఆర్ఐ లక్ష్మణరావు, ఎంఈవో మల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, హెచ్‌ఎంలు సత్యమూర్తి, శ్రీరాములు, వరలక్ష్మి, చిన్నారెడ్డి, నాయకులు తీగల ప్రభ, బుల్లియమ్మ, రాంబాబు, అర్జున తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని జరిగిన వేడుకలో ఎస్ఐ బి.రామకృష్ణ, కమాండెంట్ ఎం.రాధ, ఎంపీడీవో కె.బాపన్నదొర, ఎంపీపీ కడబాల ఆనందరావు, తహసీల్దార్ పి.వేణుగోపాల్, ఎంఈవో తాతబ్బాయిదొర, ఎంఈవో-2 శ్రీరాములు, ఎస్‌బీఐ బీఎం వీరుకుమార్, ఏపీఎం ఆదినారాయణ, ఏపీవో సాయిబాబ, పంచాయతీ కార్యదర్శి సతీష్, సర్పంచ్ బాలురెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, ఏఈ దొర, వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, పాస్టర్లు గాబ్రియేల్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన వేడుకలో ఓఎస్డీ జగదీష్ అడహళ్లి, ఎమ్మార్వో సుబ్బారావు, ఎంపీపీ కాక కామేశ్వరి, ప్రిన్సిపాల్ రాజేష్, వైస్‌ప్రిన్సిపాల్ హతీరాం, సీఐ కన్నపరాజు, ఎస్ఐ అప్పలరాజు, వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు, సర్పంచ్‌లు ఆదినారాయణ, శివకనకరాజు, ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీపీ కారం లక్ష్మి, ఎఫ్ఆర్‌వో రామకృష్ణ, ఎంఎంఎస్ సభ్యురాలు లక్ష్మీ, నాయకులు గాంధీబాబు తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెం, డొంకరాయి లోయర్ సీలేరు జలవిద్యుత్ కేంద్రాల్లో జరిగిన వేడుకల్లో ఎస్ఈ చిన్న కామేశ్వరరావు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ కె.శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


జి.మాడుగులలోని కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ రాజ్‌కుమార్ తదితరులు


రాజవొమ్మంగిలో జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు


ఎటపాకలో జాతీయ జెండా ఎగురవేసిన ఓఎస్డీ జగదీష్ అడహళ్లి


కూనవరంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్


చింతపల్లిలో జెండా ఆవిష్కరణలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య పడాల్


రాజవొమ్మంగిలో విద్యార్థులకు బహుమతులిస్తున్న జెడ్పీటీసీ జ్యోతి, ఎంపీటీసీ యాదగిరీశ్వరరావు


మోతుగూడెంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్ఈ కామేశ్వరరావు


సీలేరులో పారిశుధ్య కార్మికులకు సన్మానం


కొయ్యూరులో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ రమేష్


అడ్డతీగలలో పాల్గొన్న అధికారులు


వి.ఆర్.పురంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సరస్వతి

క్లుప్తంగా

ఘనంగా అల్లూరి విగ్రహ ఆవిష్కరణ


చినరెల్లంగిపాడులో అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి: మండలంలోని బడదనాంపల్లి పంచాయతీ, చినరెల్లంగిపాడు గ్రామంలో మన్యం వీరుడు, స్వాతంత్య్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. సబ్-పోస్టు మాస్టారు కాకర్లపూడి సీతారామరాజు చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. గ్రామస్తులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని సందడిగా జరుపుకొన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామారావు, గ్రామపెద్దలు శేషగిరిరావు, చలమయ్య, రాజుబాబు, ఎర్రయ్యదొర, నాగేషు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ


అనాథ చిన్నారులకు దుస్తులు అందజేస్తున్న దాత వెంకటేశ్వర్లు

కొయ్యూరు: పాడేరు డివిజన్ దివ్యాంగుల విభాగ అధ్యక్షుడు వనగల వెంకటేశ్వర్లు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అనాథ చిన్నారులకు రెండు జతల దుస్తులను పంపిణీ చేశారు. శరభన్నపాలెం ఆశ్రమ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం నాడు అనాథులకు దుస్తులు, నిత్యావసరాలు వంటి పంపిణీ చేస్తుంటారని పలువురు చెప్పారు. శరభన్నపాలెం యూపీ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఆయను దుస్తులు అందజేశారు.

రహదారికి తాత్కాలిక మరమ్మతులు


పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

ఎటపాక: భద్రాచలం నుంచి చర్ల వెళ్లే జాతీయ రహదారికి తాత్కాలిక మరమ్మతు పనులు చేశారు. ఇసుక లారీల కారణంగా ఎటపాక పోలీస్‌స్టేషన్ సమీపంలో రహదారి గోతులమయంగా మారింది. దీంతో గోతులున్న ప్రాంతంలో గురువారం భారీగా వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. సమస్యను 'సాక్షి' వెలుగులోకి తీసుకొచ్చింది. 'అధ్వానంగా జాతీయ రహదారి' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. ఈ మేరకు సీఐ కన్నపరాజు, ఎస్ఐ అప్పలరాజు, తహసీల్దార్ సుబ్బారావు స్పందించి గోతులను పూడ్చి రహదారికి తాత్కాలిక మరమ్మతు చేయించారు. యుద్ధప్రాతిపదికన రహదారికి మరమ్మతులు చేయించిన అధికారులను వాహనదారులు అభినందించి, సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించిన 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా గౌరీపరమేశ్వరుల ఊంజల్ సేవ

అనకాపల్లి: స్థానిక గవరపాలెం గౌరీ పంచాయతన దేవస్థానంలో గౌరీ పరమేశ్వరుల 207వ ఊంజల్ సేవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, శేషులు వేద మంత్రాలతో ఈ కార్యక్రమాన్ని వ్యాపారవేత్త కొణతాల జగన్నాథనాయుడు జగదీశ్వరి దంపతులతో నిర్వహించారు. ఆలయ మండపంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు గురజాడ మధుసూదన్ అన్నమయ్య కీర్తనలు భక్తులను రంజింపచేశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, సభ్యులు ఆళ్ల మహాలక్ష్మీనాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల ప్రసాద్, గౌరీ గీత మహిళా మండలి ప్రతినిధి పెతకంశెట్టి సుజాత పాల్గొన్నారు.


ఊంజల్ సేవా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

వాసవీ కన్యకా పరమేశ్వరికి కుంకుమార్చన

కె.కోటపాడు : స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ అర్చకులు గోరుగుంతు రమేష్‌బాబు మహిళలతో కుంకుమార్చన చేయించారు. ఈ కార్యక్రమంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల రాంబాబు(రాము), నాచు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


కన్యకా పరమేశ్వరి అమ్మవారు

మూడు లారీలపై కేసు


పోలీసుల అదుపులో తీసుకున్న లారీ

ఎస్.రాయవరం: అధిక లోడుతో వస్తున్న మూడు టిప్పర్ లారీలపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ విభీషణరావు శుక్రవారం తెలిపారు. నర్సీపట్నం రోడ్డు నుంచి అడ్డురోడ్డు వైపు వస్తున్న ఆరు లారీలను తనిఖీలు చేయగా, వాటిలో మూడు లారీలు అధిక లోడుతో వస్తున్నట్టు గుర్తించామన్నారు.

ఆరోగ్యం-పర్యావరణంపై అవగాహన


దేవరాపల్లిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

జి.మాడుగుల: మండలంలో దేవరాపల్లి, వేర్లమామిడి, బాలిజపేట గ్రామాల్లో మాడు పాఠశాలలో హ్రిడే ప్రాజెక్టు, సీఎస్ఏ అధ్వర్యంలో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆరోగ్యం-పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న హ్రిడే ప్రాజెక్టు, సుస్థిర వ్యవసాయ కేంద్రం(సీఎస్ఏ)మేనేజర్ కమలనాథ్, ఉద్యాన నిపుణుడు విద్యాసాగర్ మాట్లాడుతూ ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సర్పంచ్ రవణి, ఎంపీటీసీ సభ్యుడు అచ్చుబాబు, గ్రామపెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల సంతాపం


మృతుని కుటుంబానికి ఆర్థిక సాయమందిస్తున్న నాయకులు

హుకుంపేట: మండలంలోని ఓల్డా పంచాయతీ పోసలగరువు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రేగం భీంబాబు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకులు పాంగి అనిల్ తదితరులు గ్రామానికి వెళ్లి భీంబాబు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అందజేసిన నగదు రూ.5వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. సర్పంచ్ రేగం రమేష్, ఎంపీటీసీ సభ్యుడు కోరాబు వెంకట్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాకరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతికి సంతాపం

పాడేరు : అరకు నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త శెట్టి రవీంద్రబాబు గుండెపోటుతో మృతి చెందారు. డుంబ్రిగుడ మండలం గేదెలబంధ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త శెట్టి రవీంద్రబాబు(32) గత కొంత కాలంగా పాడేరులో నివాసం ఉంటున్నారు. గురువారం ఆకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో స్నేహితులు స్థానిక జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు గుండెపోటుగా నిర్ధారించి ప్రాథమిక చికిత్స అనంతరం అత్యవసర చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతికి అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనుజారాణి, పాడేరు, అరకు ఎమ్మెల్యేలు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, రేగం మత్స్యలింగం, మాజీ ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు. శెట్టి రవీంద్రబాబు చిత్ర పటానికి శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రవీంద్రబాబు అంత్యక్రియలు శనివారం ఉదయం గేదెలబంధ గ్రామంలో నిర్వహిస్తున్నట్టు కుటుంబ సభ్యులు, స్నేహితులు తెలిపారు.


శెట్టి రవీంద్రబాబు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, స్నేహితులు

దివంగత నేత భార్యకు సన్మానం

చింతపల్లి: మావోయిస్టులు చేతిలో అశువులు బాసిన దివంగత జెడ్పీ వైస్ చైర్మన్ ఉగ్రంగి సోమలింగం భార్య, మాజీ జెడ్పీటీసి సభ్యురాలు ఉగ్రంగి కళ్యాణిని, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి.సునీత, సీఐ వినోద్‌బాబు ఘనంగా సన్మానించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని చింతపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సన్మానించారు. సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసి ప్రాంత సమస్యలపై అలుపెరగని పోరాటం చేసే జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడిని మావోయిస్టులు హత మార్చడం ఎంతో బాధాకరమన్నారు. సీఐ వినోద్‌బాబు ఎస్‌లు వెంకటేశ్వరరావు, వెంకటరమణలు పాల్గొన్నారు.


దివంగత జెడ్పీ వైస్ చైర్మన్ భార్య కళ్యాణిని సన్మానిస్తున్న సీఆర్‌పీఎఫ్ వినీత, సిఐ వినోద్‌బాబు

సేంద్రియ ఎరువులను వినియోగించాలి

డుంబ్రిగుడ: మండలంలోని కోరాయి పంచాయతీ చిన్న అంజోడ గ్రామంలో శుక్రవారం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో పాంగి ప్రమీల పేరుతో బయో రిసోర్స్ సెంటర్‌ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొములు, ఆర్‌వైఎస్ఎస్-ఎస్ఆర్‌పీ సంస్థ ప్రతినిధి దేవుళ్లు హాజరై మాట్లాడుతూ జీవ ఎరువుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని గిరిజనులకు సూచించారు. బయో రిసోర్స్ సెంటర్ ద్వారా జీవామృతం, కషాయాలు వంటి సేంద్రియ ద్రావణాలు అందజేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొల్లాపుట్టు యూనిట్ ఇన్‌చార్జి మహేష్, ఈసీఆర్‌పీలు పండన్నా, రాంచందర్, ఎస్‌హెచ్‌జీ మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచ్ కొములు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు